ఆస్తిపన్ను వసూలు 107 శాతం

అంబర్‌పేట సర్కిల్‌లో రికార్డు

అంబర్‌పేట, ఏప్రిల్ 1 : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో జీహెచ్ ఎంసీ అంబర్‌పేట సర్కిల్ ఆస్తిపన్ను వసూలులో రికార్డు బ్రేక్ చేసింది. 100 శాతం పన్ను వసూలు చేయాల్సి ఉండగా 107 శాతం వసూలైంది. సర్కిల్ డీసీ మారుతీదివాకర్ నేతృత్వంలో ఏఎంసీలు, టీసీలు, బీసీలు సమష్టిగా కృషి చేసి పన్ను వసూళ్ల టార్గెట్‌ను దాటారు. గతంలో 80 నుంచి 90 శాతం పన్ను వసూలయ్యేది. ఈసారి టార్గెట్ రూ. 53.65 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా రూ.55.90 కోట్లు వసూలైంది. అంటే 107 శాతం వసూలైంది.

వీరజవాన్ రామకృష్ణ చిరస్మరణీయుడు

కవాడిగూడ, ఏప్రిల్ 1 : దేశ రక్షణకు ప్రాణాలర్పించిన వీర జవాన్ నెల్లి రామకృష్ణముదిరాజ్ చిరస్మరణీయుడని అఖిల భారత ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పొట్లకాయల వెంకటేశ్ ముదిరాజ్ అన్నారు. రామకృష్ణ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.
సరిహద్దులో దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన రామకృష్ణ కుటుంబానికి మనోధైర్యం కలుగాలని దేవుడిని ప్రార్థించారు.

జోష్ పెంచిన కేటీఆర్ పర్యటన

పజ్జన్నకు పెరుగుతున్న మద్దతు

- నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం
- అత్యధికంగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు
- పద్మారావు గెలుపునకు కృషి చేస్తామంటూ నినాదాలు

బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్, పలువురు ఎమ్మెల్యేలు

అంబర్‌పేట, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం రాత్రి అంబర్‌పేట డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెంచింది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్‌తో పాటు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డివిజన్‌లోని ప్రేమ్‌నగర్‌లో కేటీఆర్ ఇంటింటికెళ్లి అభ్యర్థి పద్మారావును పరిచయం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. 24 గంటలు అందుబాటులో ఉంటాడని చెప్పారు. బస్తీలో ఇంటింటికీ వెళ్తుంటే స్థానికులు సాదరంగా ఆహ్వానించి హారతులు పట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని ఆప్యాయంగా పలకరించారు. యువత, మహిళలు, చిన్నారులు కేటీఆర్‌తో సెల్ఫీలు, ఫొటోలు దిగారు. ఓపికతో ప్రతి ఇంటికీ తిరిగి ప్రచారం చేశారు. కేటీఆర్ చేసిన ప్రచారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కేటీఆర్ గంటల తరబడి అభ్యర్థి తరపున ప్రతి ఇంటి తలుపును తట్టి ప్రచారం చేసిన తీరును స్వయంగా చూసిన పార్టీ కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పరిస్థితిని తలుచుకున్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని చర్చించుకుంటున్నారు. కేటీఆర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రచారంలో పాల్గొనడం కూడా మంచి ప్లస్‌గా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పని చేసేందుకు కేటీఆర్ పర్యటన చాలా ఉపయోగపడిందని అంటున్నారు.

పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించాలి

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, ఏప్రిల్ 1: పేదల కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలపై సోమవారం కాచిగూడలో డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు హాజరై మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, నిత్యం ప్రజాసంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాంచందర్‌రాజు, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బబ్లూ సింగ్, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నాల్గో తరగతి ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలి

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్

జ్ఞానేశ్వర్‌కు కేక్ తినిపిస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 1 : నాల్గోతరగతి ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. సోమవారం నాంపల్లి గృహకల్ప ఆవరణలోని తెలంగాణ నాల్గోతరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం భవనంలో సంఘం నూతన కార్యవర్గ ఆత్మీయ సమావేశం జరిగింది. నాల్గోతరగతి ఉద్యోగుల సంఘానికి వరుసగా ఆరోసారి కూడా నియమితులైన రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్‌ను టీజీవో ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ, టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లాశాఖ అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ, నాల్గోతరగతి కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగదీశ్వర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. జ్ఞానేశ్వర్, టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం సభ్యులు పర్వతాలు, కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలకు చెందిన తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

శుభాకాంక్షల వెల్లువ..

నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర సంఘం భవనంలో సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం భవన్‌లో వెంకటేశ్వర్లును టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ గజమాలతో సన్మానించారు కార్యక్రమంలో టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కేంద్ర సంఘం సభ్యులు పర్వతాలు, శ్రీనివాస్‌గౌడ్, కొండల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 1

ముమ్మరంగా తనిఖీలు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలు, మెట్రోస్టేషన్‌లో తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని మెట్రోస్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేశారు.
–చిక్కడపల్లి, ఏప్రిల్ 1

సమస్యలు పరిష్కరిస్తా..

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ అన్నారు. సోమవారం అరుంధతినగర్‌బస్తీలో ఆమె పర్యటించారు. పెండింగ్‌లో ఉన్న శాబాద్ బండల ఏర్పాటును పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, నాయకులు ఉమేశ్, సురేంద్, ఆనంద్‌రావు, సతీశ్, బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

–చిక్కడపల్లి, ఏప్రిల్ 1

సైన్స్ కళాశాలలో పక్షుల దినోత్సవం

వాటి దాహాన్ని తీర్చేందుకు నీటి వసతి ఏర్పాటు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 1 : పర్యావరణ పరిరక్షణకు పిచ్చుకలు, పక్షులు ఎంతగానో దోహదం చేస్తాయని సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం కళాశాల డిపార్ట్‌మెంట్ జువాలజీ ఇన్‌చార్జి డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో పక్షుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఆయన పక్షుల దప్పిక తీర్చేందుకోసం నీటి వసతిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, హాస్టల్ వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పక్షుల దినోత్సవంలో పాల్గొన్న సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్

యాదవులు రాజకీయంగా రాణించాలి

యాదవ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న కృష్ణయాదవ్, కల్పనయాదవ్, కిరణ్‌యాదవ్, అనిల్

కాచిగూడ, ఏప్రిల్ 1: యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని మాజీ మంత్రి కృష్ణయాదవ్ అన్నారు. సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ్ మిషన్ యూట్యూబ్ చానల్‌ను మాజీ మంత్రి కృష్ణయాదవ్, మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, సీఈవో కిరణ్‌యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ అంబర్‌పేట నియోజవవర్గ కన్వీనర్ జంగాల అనిల్‌కుమార్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాజశేఖర్‌యాదవ్, సునీల్‌కుమార్‌యాదవ్, మధుయాదవ్, రవియాదవ్, ధన్‌రాజ్‌యాదవ్, మన్నె శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

మదీనాను దర్శించడం సంతోషకరం

రంజాన్ మాసంలో మదీనా షరీఫ్‌లో పర్యటించి అక్కడ ఉపవాస దీక్షలతో దర్శించుకోవడం సంతోషాన్ని కల్గించిందని కార్వాన్ నియోజకవర్గ ఎంఐఎం యువ నాయకులు అబ్దుల్ సలాం ఖాలేదీ అన్నారు. మదీనాలో జరిగిన ప్రత్యేక ఉపవాస రంజాన్ ప్రార్థనల్లో అబ్దుల్ సలాం ఖాలేదీ ఎండీ లైన్స్, గోల్కొండ, టోలిచౌకీ ప్రాంతాల యువకులతో కలిసి పాల్గొన్నారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 1

నాంచారమ్మ జాతరను ప్రభుత్వమే నిర్వహించాలి

ఎరుకుల నాంచారమ్మ జాతరను ప్రభుత్వమే నిర్వహించేలా చూడాలని ఎరుకుల సంఘం నాయకులు కుంభం అనిల్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్ర మంలో భువనగిరి కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, డేగల కృష్ణ, ఎరుకల సంఘం నాయకులు కూరాకుల కృష్ణ, సుల్తాన్ యాదగిరి, రఘు, సత్యనారాయణ, మల్లికార్జున్, పిల్లాయి పల్లి గ్రామ సంఘం అధ్యక్షుడు మల్లేశ్, కార్యదర్శి వెంకటేశ్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 1

పనులు సకాలంలో పూర్తి కావాలి



గాంధీనగర్ లంకకు వెళ్లే రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయాలని నల్లకుంట కార్పొరేటర్ అమృత అన్నారు. ఎన్ఎన్డీపీ పనులు చేసే జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయలోపంతోనే ఆలస్యం అవుతుందన్నారు. గాంధీనగర్ లంకకు వెళ్లే రహదారి, నాలా బాక్స్ పనులను సోమవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌యాదవ్, దేవేందర్, మోహన్ ప్రసాద్, సతీశ్, రమణానాయుడు, రమేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు. –అంబర్‌పేట, ఏప్రిల్ 1

ధోబీఘాట్ అభివృద్ధికి కృషి

ధోబీఘాట్ అభివృద్ధికి కృషిచేస్తానని జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు అన్నారు. సోమవారం నారాయణగూడ శివాజీనగర్‌లోని ధోబీఘాట్‌ను ఆయన సందర్శించి, అక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు మహేశ్, రాజు, గణేశ్‌సింగ్ పాల్గొన్నారు. –కాచిగూడ, ఏప్రిల్ 1

ఫ్లోరింగ్ పనులను పరిశీలిస్తున్న ఉస్మానియా సూపరింటెండెంట్ నాగేందర్

ఫ్లోరింగ్ పనుల పరిశీలన

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 1: కార్పొరేట్ సంస్థలు పేదరోగులకు చేయూత అందించడం అభినందనీయమని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ అన్నారు. సోమవారం ఆర్థోపెడిక్స్ ఆపరేషన్ థియేటర్‌లో ఫ్లోరింగ్ మరమ్మతులను ఆయన సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో డాక్టర్ శేషాద్రి, సీఎస్ డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ సాయిశోభ, ఆర్ఎంవోలు డాక్టర్ మాధవి, డాక్టర్ స్వప్న, డాక్టర్ కవితతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆర్థోపెడిక్ విభాగం పీజీ తన తండ్రి జ్ఞాపకార్థం టైల్స్ సంస్థ ప్రతినిధులతో సంప్రదించి ఫ్లోరింగ్ మరమ్మతులు చేపట్టారన్నారు. పీజీ వైద్యుడిని, టైల్స్ సంస్థ ప్రతినిధులను అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న అంజన్‌కుమార్‌యాదవ్, తదితరులు

'పింగళి'కి భారతరత్న ఇవ్వాలి

ముషీరాబాద్, ఏప్రిల్1: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం రాంనగర్‌గుండు వద్ద పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాక 103 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై... పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.హెచ్.ఎస్. జగదాంబ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్యామలా రావు, సభ్యులు శ్రీకాంత్, అనుదీప్, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు బాబురావు, సుబ్రహ్మణ్యం, వరదరాజు, కర్ణం సురేశ్, ఆనంద్, విజయ్‌యాదవ్, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

బీసీలపై వ్యతిరేక వైఖరి తగదు

ఆర్.కృష్ణయ్య

అభివాదం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

కాచిగూడ, ఏప్రిల్ 1: మోదీ ప్రభుత్వం బీసీలపై వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలోని అభినందన్ హోటల్‌లో బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ..బీసీ కులాల వారిగా లెక్కలను సేకరించాలని సూచించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, నీల వెంకటేశ్, నంద గోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, ఉదయ్, అనంతయ్య, రాజ్‌కుమార్, పృథ్వీ గౌడ్,రాందేవ్‌మోదీ, లింగయ్య, నిఖిల్, రాణి రెడ్డి, సతీశ్, చంద్రశేఖర్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం..

రాంనగర్ డివిజన్ దాయర మార్కెట్‌లో సోమవారం జలమండలి మేనేజర్ శివసాయి, మాజీ కార్పొరేటర్ కల్పనా యాదవ్ పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడి ఫిర్యాదు మేరకు బస్తీలో పర్యటించి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని మేనేజర్ తెలిపారు. వేసవిలో నీటికొరత రాకుండా చూడాలని ఈ సందర్భంగా కల్పనాయాదవ్ సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీకాంత్‌గౌడ్, తాండ్ర కిరణ్‌కుమార్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.
– ముషీరాబాద్, ఏప్రిల్ 1

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మౌలిక వసతులు కల్పిస్తామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం లంగర్‌హౌస్ డివిజన్ ఎంఐఎం నాయకులు శివశంకర్ టోలిచౌకిలో ఎమ్మెల్యేను కలిసి కాళిదాస్‌పుర, హరిదాస్‌పుర, రాందాస్‌పుర్లోని అభివృద్ధి పనులపై చర్చించారు. నీటి, సీవరేజీ పైపులైన్, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనుల పూర్తికి జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు.
– మెహిదీపట్నం, ఏప్రిల్ 1

ఆధార్ మొబైల్ నమోదు కార్యక్రమం

ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ఆధార్ మొబైల్ నమోదు కార్యక్రమాన్ని సుల్తాన్‌బజార్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కనకదుర్గాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దిపేశ్, రిథేశ్ జాగిర్దార్ యూపీహెచ్‌సీ సిబ్బందికి సహకారం అందించారు. కార్యక్రమంలో డీపీఎన్ మూర్తి, ప్రవీణ్‌గాలా, ఇందిరాగోసర్, తోరల్ జాగిర్దార్, ఎంపీహెచ్‌వో రమాదేవి, అసోసియేట్ ఠాకూర్ గాయత్రి, కల్యాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.
–సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 1

లంగర్‌హౌస్‌లో మాధవీలత ప్రచారం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ పరిధిలోని గొల్లబస్తీ, బాపూఘాట్ ప్రాంతాల్లో హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ ఎంపీ అభ్యర్థిని మాధవీలత సోమవారం ప్రచారం చేశారు. గొల్లబస్తీలో స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. బాపూఘాట్‌లో యోగా కేంద్రంలో అందరితో మాట్లాడి తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 1

విద్యార్థులను ప్రోత్సహించాలి

రవీంద్రభారతి, ఏప్రిల్ 1 : పరీక్షల సమయంలో విద్యార్థులను తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సహించాలని విద్యావేత్త నాగేంద్రప్రతాప్ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో సీఎన్ఏపీఎస్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై.. సంస్థ నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ హైదరాబాద్ జోన్ జీఎం గోపాల్‌రెడ్డి, జీటెట్ ఉపాధ్యక్షుడు రవి, సంస్థప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

కవాడిగూడ, ఏప్రిల్ 1 : రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్-2024 నూతన అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులను శాలువాలు, బొకేలతో సోమవారం తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,AT: HYDERABAD.
O.S. NO. 550 OF 2023.

Between:
Sai Soujanya Mohan, D/o. Mohan Satagopam Matti, Age: 38 Years, Occ: Self- Employed, R/o. 6/2RT, Punjagutta, Officer`s Colony, Punjagutta, Hyderabad, T.S.- 500082. ... Plaintiff
AND
Rahul Penumachha, ... Defendant

To
Mr. Rahul Penumachha, S/o. Sarat Chandra Penumaccha, Age: 38 Years, Occ: Self - Employed, R/o. H.No. 1-2-215/D/1, Flat No. 605, Shiva Palace, St. No. 10, Gagan Mahal, Domalguda, Hyderabad-T.S. 500029.

Please take notice that the above said O.S.No. 550 of 2023 has been filed by the Plaintiff seeking Recovery of Money against you, before the Hon`ble II Senior Civil Judge, CCC, Hyderabad, the Hon'ble Court in view of evading of Suit summons by you through Court process, thereafter on Petition filed by Plaintiff and as per the Orders of the Hon`ble Court to take out notice through Paper Publication, the same is carried out by treating the same through this Publication as **"NOTICE"**, seeking **"YOUR"** presence before this Hon`ble Court.

The Hon`ble Court has posted the above said case on 18.04.2024 at 10:30 A.M., for your appearance, failing to appear in said case, the same will be proceeded with in your absence and will be decided on merits.

// BY ORDER OF THE HON`BLE COURT//
Sd/- **KHAJA AIJAZUDDIN,** Advocate
A to Z & Associates
404, 4th Floor, "Mogul"s Court", Deccan Towers, # 5-9-60, Basheerbagh, Hyderabad - 500 001. **Tel: 9391312643**